www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
10 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



7

## కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

- ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు -అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం



### అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన తలసాని

సనత్ నగర్ నియోజకవర్గం నుండి ఎన్నికల్లో భారీ మెజార్టీతో మూడోసారి విజయం సాధిస్తాని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు.

4



శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థిగా

### రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీజేపీ మొదటి లిస్ట్ నుండి ఇప్పటివరకు అభ్యర్థి విషయం లో కొనసాగిన ఉత్కంఠకు గురువారంతో తెరపడింది. నిన్నటి వరకు శేరిలింగంపల్లి టికెట్ ను జనసేన కు ఇస్తున్నట్లు ప్రచారం

3



భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ గురువారం నల్లగండ్ల మల్లన్న దేవాలయం, హైదరనగర్ జయదుర్గ మైసమ్మ ఆలయంలో నామినేషన్ పాత్రలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు

4




- రుద్రారం గణేష్ గడ్డ నుండి పటాన్ చెరు వరకు భారీ వాహన ర్యాలీ
- అడుగడుగునా ఆత్మీయ స్వాగతాలు.. సర్వమత ప్రార్థనలు

# నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

## కార్యకర్తల జేజేల మధ్య నామినేషన్ కార్యక్రమానికి వెళ్లిన జీఎంఆర్

**పటాన్ చెరు-విశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వేలాది మంది గులాబీ దండు వెంట రాగా తల్లి, అక్కచెల్లెళ్ల ఆశీస్సులు తీసుకుని రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ర్యాలీతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నామినేషన్ల ప్రక్రియ సాగింది. మొదటగా పటాన్ చెరు పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయం, చైతన్య బస్తి హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు, అనంతరం స్వగృహంలో తల్లి మణెమ్మ, అక్క

..మిగతా |2| లో



## మహేశ్వరం పాకిస్తాన్‌లో ఉందా?

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్
- బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు
- అట్టహాసంగా అందెల శ్రీరాములు నామినేషన్
- కర్మన్ ఘాట్ నుంచి అడుగడుగునా జననీరాజనం
- కిక్కిరిసిన బాలాపూర్.. స్థంభించిన మహేశ్వరం
- తోడేళ్ల గుంపును తరిమికొట్టాలని శ్రీరాములు పిలుపు

2



## 'ఇబ్రహీంపట్నం గులాబీమయం'

### 'అట్టహాసంగా కిషన్‌రెడ్డి నామినేషన్'

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** బీఆర్ఎస్ అభ్యర్థి కిషన్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా గురువారం ఇబ్రహీంపట్నం మొత్తం గులాబీయమైంది. బీఆర్ఎస్ కార్యకర్తలు, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పండగ వాతావరణం నెలకొంది. పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ కార్యాలయం వరకు గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా రోడ్డుపై జనాలు

..మిగతా |3| లో

## తెలంగాణలో పేదల బతుకులు మారలే

- మన బతుకులు మారాలంటే కమలం రావాలి.
- ధర్మం పక్షాన నిలబడే ఏకైక పార్టీ బీజేపీ.
- షాద్ నగర్ బీజేపీ అభ్యర్థి అందె బాబయ్య.



**షాద్ నగర్ ,విశాలభారతి:** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పేదల బతుకులలో ఇంకా మార్పు రాలేదని,మన బతుకులు మారాలంటే బీజేపీ పార్టీ అధికారంలోకి రావాలని,ధర్మం పక్షాన నిలబడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని షాద్ నగర్ బీజేపీ అభ్యర్థి అందెబాబయ్య అన్నారు.గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట,భైర్ ఖాన్ పల్లి,మంగలిగూడెం, అల్వాల్,కొత్తపేట,సంతపూర్,కొనాయిపల్లి గ్రామాలలో

..మిగతా |2| లో






# నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

- **కార్యకర్తల జేజేల మధ్య నామినేషన్ కార్యక్రమానికి వెళ్లిన జీఎంఆర్**
- **రుద్రారం గణేష్ గడ్డ నుండి పటాన్ చెరు వరకు భారీ వాహన ర్యాలీ**
- **అడుగడుగునా ఆత్మీయ స్వాగతాలు.. సర్వమత ప్రార్థనలు**



**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వేలాది మంది గులాబీ దండు వెంట రాగా తల్లి, అక్కచెల్లెళ్ల ఆశీస్సులు తీసుకుని రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ర్యాలీతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నామినేషన్ల ప్రక్రియ సాగింది. మొదటగా పటాన్ చెరు పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయం, చైతన్య బస్తి హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు, అనంతరం స్వగృహంలో తల్లి మణెమ్మ, అక్క చెల్లెలు, మనుమరాళ్ళ ఆశీస్సులు తీసుకుని సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. తదనంతరం రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని దర్శించుకుని నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితుల ఆశీర్వచనం తీసుకుని.. ర్యాలీనీ ప్రారంభించారు. శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో కలిసి భారీ ర్యాలీతో ప్రచార రథంపై బయలుదేరి, లక్డారం, ఇస్నాపూర్ ముత్తంగి మీదుగా పటాన్ చెరు వరకు వేలాది మంది గులాబీ సైనికులతో తరలివచ్చారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఉదయం 11 గంటలకు పటాన్ చెరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దివిజ సమక్షంలో మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు.. వీరితో పాటు ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి సైతం మొదటి సెట్టు నామినేషన్ దాఖలు చేశారు.

సీఎం కేసీఆర్ ఆశీస్సులు.. పటాన్ చెరు ప్రజల మద్దతుతో హ్యాట్రిక్ విజయం సాధిస్తాం. ప్రతి ఇంటికి సంక్షేమం.. ప్రతి గ్రామానికి అభివృద్ధి అందించాం ఆలోచించి ఓటు వేయండి.. పటాన్ చెరు ప్రగతిలో భాగస్వాములు కండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలే తమ బలం బలగమని, సీఎం కేసీఆర్ ఆశీస్సులు, పటాన్ చెరు ప్రజల మద్దతుతో మూడోసారి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని పటాన్ చెరు శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేసిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాలలో 9000 కోట్ల రూపాయలతో అభివృద్ధి శిఖరాన నిలిపాయమని తెలిపారు. గల్లీ నుండి పట్టణం వరకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. మూడోసారి పటాన్ చెరు నియోజకవర్గంలో గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సపాన దేవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పేదల బతుకులు మారలే

- **మన బతుకులు మారాలంటే కమలం రావాలి.**
- **ధర్మం పక్షాన నిలబడే ఏకైక పార్టీ బీజేపీ.**
- **షాద్ నగర్ బీజేపీ అభ్యర్థి అందె బాబయ్య.**




**షాద్ నగర్ ,విశాలభారతి:** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పేదల బతుకులలో ఇంకా మార్పు రాలేదని,మన బతుకులు మారాలంటే బీజేపీ పార్టీ అధికారంలోకి రావాలని,ధర్మం పక్షాన నిలబడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని షాద్ నగర్ బీజేపీ అభ్యర్థి అందెబాబయ్య అన్నారు.గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట,బైర్ ఖాన్ పల్లి,మంగలిగూడెం, అల్వాల్,కొత్తపేట, సంతపూర్,కొనాయిపల్లి గ్రామాలలో ఆయన ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో వున్న బిఆర్ఎస్ ప్రభుత్వం అది చేస్తున్నం, ఇది చేస్తున్నం అని గొప్పలు పోతుందని, రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిలో కేంద్రప్రభుత్వం నిధులు ఉన్నాయని అన్నారు. ఈ విషయం ప్రజలకు తెలియనీయకుండా కేసీఆర్ మభ్యపెట్టాలని చూస్తున్నాడని, ప్రజలు ఇది గమనించి బిఆర్ఎస్ పార్టీకి బుద్ది చెప్పాలన్నారు. రాష్ట్రంలో రైతులందరికి రైతుబంధు ఇస్తున్నామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం మిగతా స్కీమ్ లన్ని బంధు పెట్టిందని,దేశంలోని రైతులకు ఎరువులను సబ్సిడీపై అందిస్తున్న ఘనత మోడీ ప్రభుత్వం దన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే విద్య, వైద్యం ఉచితమన్నారు. బీజేపీలో ఛాయ్ అమ్మేవాడు ప్రధాని అయ్యారని,అవడమే కాదు దేశప్రతిష్ట పెంచారన్నారు. బీజేపీలో అన్నీ వర్గాలకు అవకాశం ఉంటుందని,ఈనెల 30న జరిగే ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి అయిన నాకు కమలం పువ్వుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,దేపల్లి అశోక్ గౌడ్,రొల్లు రఘురాం గౌడ్, మోటె శ్రీనివాస్,సొప్పరి నర్సింహా,అభిషేక్ యాదవ్,మధుసూదన్ గౌడ్,పాలాది శ్రీను, విఠల్ గౌడ్, తట్టెపల్లి నర్సింహా,యుగంధర్ పాల్గొన్నారు.



# మహేశ్వరం పాకిస్తాన్‌లో ఉందా?

- **బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**
- **బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు**
- **అట్టహాసంగా అందెల శ్రీరాములు నామినేషన్**
- **కర్మన్ ఘాట్ నుంచి అడుగడుగునా జననీరాజనం**
- **కిక్కిరిసిన బాలాపూర్.. స్థంభించిన మహేశ్వరం**
- **తోడేళ్ల గుంపును తరిమికొట్టాలని శ్రీరాములు పిలుపు**

**మహేశ్వరం, విశాల భారతి:** ''మహేశ్వరం పాకిస్తాన్ లో ఉందనుకుంటున్నరా? లేక రజాకార్ల రాజ్యమనుకుంటున్నరా? ఎంఐఎం అరాచాకాలు శ్రుతి మించినా ఎందుకు నోరు మెదపడం లేదు? గణేశ్ మండపాలు ఏర్పాటు చేసుకుంటే కేసులు పెట్టి వేధిస్తున్నరు. ఛత్రపతి శివాజీ వేడుకులు చేసుకుంటే పోలీసులతో బెదిరిస్తరు. ఇక్కడ కట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లను పాతబస్తీలోని ఎంఐఎం కార్యకర్తలకు పంచిపెడతరు? ఇదేం పాలన? పొరపాటున మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బొట్టు పెట్టుకుని, కంకణం కట్టుకుని తిరిగే పరిస్థితి కూడా ఉండదు'' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్టార్ క్యాంపెయినర్ బండి సంజయ్ కుమార్ ఫైర్అయ్యారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్కార్ ను బొందపెట్టి బీజేపీ ఆధ్వర్యంలో రామరాజ్యాన్ని స్థాపించుకుందామని పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా అందెల శ్రీరాములు యాదవ్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా వేలాది మందితో అట్టహాసంగా జరిగిన ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. ర్యాలీలో ప్రసంగించాలని భావించినప్పటికీ హెలికాప్టర్ లో ఖానాపూర్ వెళ్లాల్సి రావడం, సమయం మించిపోవడంతో మాట్లాడలేకపోయారు. ఈ నేపథ్యంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.నామినేషన్ సందర్భంగా శ్రీరాములు ముందుగా కర్మన్ఘాట్ ఆంజనేయ స్వామి టెంపుల్‌లో పూజలు చేసి అనంతరం తుక్కుగూడ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న సంజయ్ కొంత వరకు కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి సబితమ్మ, కుమారుడు కార్తీక్ రెడ్డి భూదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. రోజుకు వంద శిలాఫలకాలు వేసిన మంత్రి సబితారెడ్డి అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. అనంతరం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గానికి పట్టిన శని డిసెంబర్ 3న తొలిగిపోనుందని అన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం ఉమ్మడి అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి, మరో వలస పక్షి కేఎల్ఆర్ కు ఈ ప్రాంతంలో స్థానం లేదన్నారు. మహేశ్వరంపై పడి దోచుకునేందుకు వచ్చిన వలసవాద తోడేళ్లగుంపును మహేశ్వరం ప్రజలు పొలిమేర వరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, చీకోటి ప్రవీణ్, పాపయ్య గౌడ్, జంగయ్య, దేవేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థిగా రవికుమార్ యాదవ్

- ఎట్టకేలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిని ప్రకటించిన బిజెపి అధిష్టానం



ఎం రవి కుమార్ యాదవ్, బిజెపి శేరిలింగంపల్లి అభ్యర్థి.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీజేపీ మొదటి లిస్ట్ నుండి ఇప్పటివరకు అభ్యర్థి విషయం లో కొనసాగిన ఉత్కంఠకు గురువారంతో తెరపడింది. నిన్నటి వరకు శేరిలింగంపల్లి టికెట్ ను జనసేనకు ఇస్తున్నట్లు ప్రచారం జరగగా ఎట్టకేలకు బిజెపి పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతి యాదవ్ తనయుడు ఎం రవి కుమార్ యాదవ్ కి వరించింది. శేరిలింగంపల్లి బీజేపీ సీనియర్ నాయకులు రవికుమార్ యాదవ్ కు అధిష్టానం నుండి పిలుపు రావడంతో ఆ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున రవికుమార్ ఇంటికి చేరుకొని పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ,అనుచరుల సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అవినీతి కేసీఆర్ ప్రభుత్వానికి గద్దెదించేందుకు శేరిలింగంపల్లి నుండి ఆయన పతనం మొదలవుతుందన్నారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్ దక్కకుండా అఖండ మెజారిటీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెడతానన్నారు.



# యువత సెంట్రల్ ఉద్యోగాలపై దృష్టి పెట్టాలి



**హైదరాబాద్,విశాలభారతి:** సెంట్రల్ లెవల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో కాంపిటీటివ్ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతకు అంజుస్ అకాడమీ ఒక మంచి వేదిక. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ లో అంజుస్ అకాడమీ కోచింగ్ సెంటర్ ను గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డా,, గదాదాసు వెంకటేశ్వర్లు, ప్రో.డా,, టి. వెంకటేశ్వర్లు, కార్తీక్ యాదవ్ కోఆపరిటివ్ బ్యాంక్ మ్యానేజర్ ప్రారంభించారు. అనంతరం తెలుగు రాష్ట్రాల్లో యువత సెంట్రల్ ఉద్యోగాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు నిత్య అధ్యయనం, అనుభవం కలిగిన అధ్యాపకుల బోధన మరియు పర్యవేక్షణ కూడా ఎంతో అవసరం అన్నారు. అంజుస్ అకాడమీ డైరెక్టర్ ఎనుపోతుల ఆంజనేయులు మాట్లాడుతూ బ్యాంక్, రైల్వే ఎస్.ఎస్.సి లాంటి సెంట్రల్ ఉద్యోగ సాధనకు అవసరమైన సబ్జెక్ట్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ లక్ష్యాన్ని చేరుకునేలా ప్రోత్సహించే అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని. ఉద్యోగ సాధనలో తలెత్తే సందేహాలను నివృత్తి చేసేలా కోచింగ్ ఇవ్వనున్నారని తెలిపారు. గత కొన్ని నెలలుగా స్టేట్ మరియు సెంట్రల్ లో వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్లకు అవసరమైన సబ్జెక్ట్ మరియు సమాచారాన్ని అందించడంతో అతి తక్కువ కాలంలోనే విద్యార్థి, నిరుద్యోగుల నుంచి మంచి స్పందన లభించింది. కొంత మంది నిరుద్యోగ యువత అభ్యర్థన మేరకు ప్రత్యేక దృష్టితో అంజుస్ అకాడమీ డైరెక్టర్ ఎనుపోతుల ఆంజనేయులు గారు ఇంక నుండి ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో కూడా అతి తక్కువ ఫీజులతో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు కోసమే కోచింగ్ సెంటర్ ప్రారంభించామని, అత్యధిక మంది నిరుద్యోగులకు ఉద్యోగ సాధనకు అవసరమైన సమాచారాన్ని అందించాలనే సదుద్దేశంతో అంజుస్ అకాడమీ నీ గురువారం ప్రాంబించారు. ఈ కార్యక్రమంలో అంజుస్ అకాడమీ ఫ్యాకల్టి శహనాజ్, ప్రశాంతి, వెంకటేష్ లతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.





# 'ఇబ్రహీంపట్నం గులాబీమయం'

# 'అట్టహాసంగా కిషన్‌రెడ్డి నామినేషన్'



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** బీఆర్ఎస్ అభ్యర్థి కిషన్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా గురువారం ఇబ్రహీంపట్నం మొత్తం గులాబీయమైంది. బీఆర్ఎస్ కార్యకర్తలు, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పండగ వాతావరణం నెలకొంది. పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ కార్యాలయం వరకు గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా రోడ్డుపై జనాలు కిక్కిరిసి పోయారు. బీఆర్ఎస్ కార్యకర్తల డప్పుల దరువులు, డీజే చప్పుళ్లు, కోలాటాలు, బోనాలతో ర్యాలీ ఉత్సాహం సాగింది. భారీ బాణాసంచా పేలుళ్లతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. తనపై అభిమానంతో తరలివచ్చిన గులాబీ శ్రేణులకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. సుమారు 30వేలకు పైచిలుకు జనం తరలివచ్చారని, తనపై ఇంతటి అభిమానం చూపుతున్న కార్యకర్తలకు సర్వదా రుణపడి ఉంటానని అన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి కిషన్‌రెడ్డి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జ్ తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, నోముల కృష్ణగౌడ్, రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, బంటి యూత్ ఫోర్స్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఇబ్రహీంపట్నంలో రణరంగం

- ఇబ్రహీంపట్నంలో రణరంగం
- కాంగ్రెస్-బీఆర్ఎస్ కార్యకర్తల బాహాబాహీ
- రాళ్లు, కర్రలు రువ్వుకున్న ఇరువర్గాలు
- పలువురికి తీవ్రగాయాలు, ఆస్పత్రికి తరలింపు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఇబ్రహీంపట్నంలో గురువారం కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్‌కాంగ్రెస్ అభ్యర్థులు రాళ్లు, కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో ఇరుపార్టీల కార్యకర్తలకు గాయాలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఒకేరోజు నామినేషన్ వేసేందుకు సిద్ధమవడంతో రెండుపార్టీలకు చెందిన కార్యకర్తలు ఇబ్రహీంపట్నం కేంద్రానికి భారీగా తరలివచ్చారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు, బస్‌డిపో సమీపంలోని తమ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. ఈ క్రమంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి తన శ్రేణులతో భారీ ర్యాలీతో బయల్దేరారు. బీఆర్ఎస్ కార్యాలయం వద్దకు చేరుకోగానే అక్కడ బీఆర్ఎస్ కార్యకర్తలవిగా భావించిన కొన్ని వాహనాలు రోడ్డుకు అడ్డంగా ఉండటంతో వివాదం చెలరేగింది.

దీంతో ఆగ్రహించిన ఓ కార్యకర్త చెప్పును విసరడంతో వివాదం రాజుకుంది. వెంటనే స్పందించిన ఇరుపార్టీల కార్యకర్తలు ఒకరిపైకి మరొకరు రాళ్లు, జెండా కర్రలు విసురుకున్నారు. ఈ దాడుల్లో పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలకు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన పోలీసులు ఇరుపార్టీల కార్యకర్తలపై లాఠీచార్జ్ చేసి చెదరగొట్టారు. దాడిలో మల్‌రెడ్డి రంగారెడ్డి వాహనం అద్దాలు ధ్వంసమయ్యాయి. దీంతో వేరే వాహనంలో ఆర్డీవో ఆఫీసుకు వెళ్లారు. దాడిలో గాయపడిన పలువురు కార్యకర్తలను ఆస్పత్రిలో బీఆర్ఎస్ యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 15ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్న ఇబ్రహీంపట్నం మల్‌రెడ్డి రంగారెడ్డి రాకతో రక్తసిక్తమైందని ధ్వజమెత్తారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది లేదన్నారు. దాడులకు ప్రతిదాడులుంటాయని హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఓటమి భయంతోనే రంగారెడ్డి కుట్రలకు తెరలేపారని మండిపడ్డారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సాగర్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తల ఈలలు, డప్పు దరువులు, డీజే చప్పుళ్ల మధ్య ఆర్డీవో ఆఫీసుకు భారీగా తరలివెళ్లి కిషన్‌రెడ్డి నామినేషన్ వేశారు.





# అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన తలసాని

- **వేద పండితుల ఆశీర్వచనం, తల్లి దీవెనలు**
- **భారీ ర్యాలీ లో పాల్గొన్న తలసాని అభిమానులు**

**సనత్ నగర్,విశాలభారతి:** సనత్ నగర్ నియోజకవర్గం నుండి ఎన్నికల్లో భారీ మెజార్టీతో మూడోసారి విజయం సాధిస్తాని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. గురువారం సికింద్రాబాద్ లోని GHMC జోనల్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. వేద పండితులు, వేద మంత్రాలతో ఆశీర్వచనం చేయగా,అనంతరం తన తల్లి తలసాని లలితాబాయి కాళ్ళకు మొక్కి ఆమె ఆశీర్వచనం పొందారు.అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మారేడుపల్లి నుండి బన్సీలాల్ పేట లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్దకు చేరుకొని అక్కడ డాక్టర్ BR అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేలాది మంది BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సిటీ లైట్ హోటల్, బాటా, ప్యాట్నీ, హరి హరహర కళా భవన్ ల మీదుగా నార్త్ జోన్ GHMC జోనల్ కమిషనర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. ర్యాలీ లో కార్యకర్తల నినాదాలు,డప్పు చప్పుళ్లతో కోలాహలం నెలకొన్నది.



**వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే తలసాని**

రాష్ట్రంలో మళ్ళీ BRS ప్రభుత్వం ఏర్పాటవుతుందని, ముఖ్యమంత్రి గా శ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హ్యాట్రిక్ సాధిస్తారని స్పష్టం సభ వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాలలోనే అభివృద్ధి జరిగిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందని వెల్లడించారు. పేదింటి ఆడపడుచు పెండ్లికి లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్ ల క్రింద ప్రతినెల ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. దళిత బంధు, BC బందు, ఇండ్లు లేని పేదలకు ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వడం వంటి అనేక కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే GHMC పరిధిలో 70 వేల మంది అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వడం జరిగిందని, 30 వేల ఇండ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. మరో లక్ష ఇండ్లను నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రారంభించిన అన్ని కార్యక్రమాలను యధావిధిగా కొనసాగిస్తామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ BRS పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, కుర్మ హేమలత లక్ష్మీపతి, మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, డివిజన్ BRS అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, వెంకటేషన్ రాజు, కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు , శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ గురువారం నల్లగండ్ల మల్లన్న దేవాలయం, హైదరనగర్ జయదుర్గ మైసమ్మ ఆలయంలో నామినేషన్ పాత్రలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హైదర్ నగర్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అటు నుండి మియాపూర్,చందానగర్, లింగంపల్లి మీదుగా జోనల్ కార్యాలయానికి పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి మార్గమధ్యలో చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించారు.అక్కడి నుండి లింగంపల్లి తరానగర్ లోని తుల్జా భవానీ ఆలయంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి కి నామినేషన్ పత్రాలను అందించి నామినేషన్ వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని స్పష్టం చేశారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూస్తానని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ



అన్ని విధాలుగా ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.కార్యక్రమంలో హాఫీజ్ పెట్ కార్పొరేటర్ శ్రీ పూజిత జగదీశ్వర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, హైదరనగర్ మాజీ కార్పొరేటర్ జానకి రామరాజు,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకులు,బూత్ కమిటీ సభ్యులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి నందీశ్వర్ గౌడ్

- **నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి నందీశ్వర్ గౌడ్**
- **బుల్డోజర్లతో వినూత్న ర్యాలీ**

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గ బీజేపి అభ్యర్థిగా టి. నందీశ్వర్ గౌడ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వినూత్నంగా బుల్డోజర్లతో భారీ ర్యాలీగా వచ్చి కేంద్రమంత్రి రావు సాహెబ్ దాన్వేతో కలిసి టి. నందీశ్వర్ గౌడ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. పటాన్ చెరు పట్టణంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి, కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకొని నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు, యువకులతో కలిసి భారీ ర్యాలీగా వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి దివిజకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నియోజకవర్గంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములు, నిరుపేదల భూములను గెలిచిన వెంటనే బుల్డోజర్లతో కూల్చివేసి ఎవరి స్థలాలు వారికి ఇప్పించే బాధ్యత తనదేనని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ప్రభుత్వ భూములను, పేదవారి భూములను కబ్జా చేసి అక్రమంగా డబ్బు






సంపాదించారని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో తప్పకుండా ఆయనకు తగిన గుణపాఠం చెప్తారని, తన గెలుపు ఖాయమని నందీశ్వర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.




# కాంగ్రెస్ పార్టీ తరపున కాట శ్రీనివాస్ గౌడ్ నామినేషన్

**ఎన్నికల అధికారికి పత్రాలు అందజేసిన కాట సుధా**

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. కాట శ్రీనివాస్ గౌడ్ సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గురువారం పటాన్ చెరులో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివానందం పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# డిసెంబరులో గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పటాన్ చెరువిశాలభారతి:** హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2011 నుంచి 2020 మధ్య విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని డిసెంబర్ 2223 తేదీలలో నిర్వహించనున్నట్టు అలుమినీ సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు గురువారం వెల్లడించారు. డిసెంబర్ 22న (శుక్రవారం) నెట్ వర్కింగ్ డిన్నర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆరంభమవుతుందని, తమతో పాటు విద్యనభ్యసించిన వారిని మరోసారి కలుసుకోవడానికి, కొత్త పరిచయాలు ఏర్పరచుకోవడానికి ఇది తోడ్పడుతుందని ఆయన తెలిపారు. అంతేగాక, పూర్వ విద్యార్థుల అత్యుత్తమ విజయాలను గుర్తిస్తూ, వారికి అవార్డులు ఇచ్చి గౌరవిస్తామన్నారు. డిసెంబర్ 23న (శనివారం) గీతంలోని వివిధ విభాగాలను సందర్శించడంతో పాటు తమ విద్యా సంబంధ మూలాలను మళ్లీ సందర్శించే వీలు కల్పిస్తున్నట్టు డాక్టర్ త్రినాథరావు చెప్పారు. వారు చదివినప్పటికీ, ఇప్పటికీ జరిగిన వృద్ధి, పురోగతిని స్వయంగా వీక్షించొచ్చన్నారు. దీనికి అదనంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మరింత ఆస్వాదించి, ఆనందించే ఏర్పాటుచేసి మరపురాని మధురానుభూతిని మిగిల్చేలా చేయాలని సంకల్పించినట్టు చెప్పారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి గల గీతం పూర్వ విద్యార్థులు https://alumni.gitam.edu/events/event/347599.dz ఈ లింక్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని డాక్టర్ త్రినాథరావు సూచించారు. మరింత సమాచారం కోసం 78425 30045ను సంప్రదించాలని, లేదాalumnirelations@gitam.edu కు ఈమెయిల్ చేయాలన్నారు.



# ఎమ్మెల్యే 'జీఎంఆర్'కు మద్దతుగా 'టీపీఆర్' ప్రచారం

పటాన్ చెరువిశాలభారతి : బీఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 3వ వార్డ్ వాణిశ్రీ నగర్ లో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం సుమారు 100 యువకులను బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాలలో అమీన్ పూర్ లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన గడపగడపకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, అమీన్ పూర్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం

- **కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**
- **రెండవసారి ఎమ్మెల్యేగా చామకూర మల్లారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం**



**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి మేడ్చల్ మున్సిపాలిటీలో పరిధిలోని 23వ వార్డు తరపునుండి కౌన్సిలర్ కౌడే మహేష్కురుమ పాదయాత్ర చేస్తూ గడప, గడపకు, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వార్డు పరిధిలోని గొల్ల బస్తీ, వంజరి బస్తీ, కురుమ బస్తీ, ముస్లిం బస్తీ, స్టేషన్ రోడ్డు, రైతు బజార్, మటన్ మార్కెట్ పలు గల్లీలల్లో ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ డోర్ టు డోర్ స్టికర్స్ అంటిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి చామకూర మల్లారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు.సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులను ప్రజలు మరిచిపోలేదని, ఎవరింటికి వెళ్లిన ఆసరా పెన్షన్,కల్యాణ లక్ష్మీ వంటి వాటి గురించే మాట్లాడుతున్నారని అన్నారు. తనతో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, మహిళలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. మనందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి చామకూర మల్లారెడ్డికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్ కురుమ, 23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కౌడే శ్రీశైలం కురుమ, 23వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉద్దెమర్రి రాజు ముదిరాజ్, కౌడే వెంకటేష్, పెంజర్ల సాయి యాదవ్, ప్రవీణ్ మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు నీలిమ, పద్మ, వరలక్ష్మీ, శారద, వసంత, విజయలక్ష్మీ, రాణి, లక్ష్మీ, స్వరూప,కళావతి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ ప్రజలే నా బలం.. నా బలగం

**బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్.**

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ ప్రజలే తన బలమని.. బలగమని, ప్రజల అండదండలతోనే కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ వేస్తున్నానని, ఉదయం 9.00 గంటలకు గాజులరామారం చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు తీసుకుకొని, భారీ బైక్ ర్యాలీగా కుత్బుల్లాపూర్ ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకొని బిజెపి జనసేన కార్యకర్తలతో కలిసి నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు నామినేషన్ కార్యక్రమానికి హాజరై, తనను ఆశీర్వదించగలరని కూన శ్రీశైలం గౌడ్ కోరారు.

# మంచిర్యాల బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నామినేషన్



**మంచిర్యాల, విశాల భారతి:** మంచిర్యాల నియోజకవర్గం నుంచి మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. మంచిర్యాల పట్టణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్సీ మంచిర్యాల ఇంచార్జి భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, నల్మాస్ కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



**బీఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మి**

# మోసపోవద్దు గర్దాస్ నరేందర్

**మేడ్చల్,విశాలభారతి:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే వర్తింపచేశారని, రాజకీయాలకతీతంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, రాష్ట్రంలో నిరుపేదలు మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక చేయూతను అందించేందుకు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు పేద ప్రజలకు భరోసా కలిపిస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గర్దాస్ నరేందర్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు ఇల్లు నిర్మించుకోవడానికి ఇస్తామన్న మూడు లక్షల రూపాయలు అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసే, తోటకూర వజ్రేష్ యాదవ్ ని భారీ అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు.





# హట్టహసంగా కె.పీ.వివేకానంద నామినేషన్

- **జననేతకు అడుగడునా జనం జేజేలు**
- **మహిళల బోనాలు, భారీ బైక్ ర్యాలీలు, అభిమానుల డ్యాన్సులు,**
- **గజమాల అలంకరణలతో విజయోత్సవాన్ని తలపించిన నామినేషన్ల పర్వం.**

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:** అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో నిత్యం ప్రజల్లో ఉండి రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా పనిచేసి, ముచ్చటగా మూడవ సారి ప్రజల ఆశీర్వాదంతో మరోమారు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రజానాయకుడు, కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కె.పీ. వివేకానంద నామినేషన్ దాఖలు కార్యక్రమం గురువారం విజయోత్సవ ర్యాలీని తలపించింది. నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో భాగంగా ఉదయం ఎమ్మెల్యే నివాసం వద్ద వేదపండితులు, ఇమామ్లు, పాస్టర్లు, జైన మత పెద్దలు ఎమ్మెల్యే అభ్యర్థి కె.పీ.వివేకానంద కి ఆశీర్వచనాలు అందజేయగా అనంతరం సూరారంలోని కట్టమైసమ్మ దేవాలయం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పీఏ.వివేకానంద నామినేషన్ల పత్రాలకు అమ్మవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కట్టమైసమ్మ దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ...**

అమ్మవారి ప్రత్యేక పూజల అనంతరం కట్టమైసమ్మ దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ డిజె పాటలు, అభిమానుల డ్యాన్సులు, మహిళల బోనాలతో అట్టహాసంగా ప్రారంభమైంది.

**సూరారం చౌరస్తా వద్ద....**

సూరారం చౌరస్తా వద్ద అభిమానులు చేసిన డ్యాన్సులతో ర్యాలీ జోరుగా ముందుకుసాగింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే అభిమాని ఒకరు "ఎవరు ఎన్ని ట్రిక్కులు చేసిన ఈ సారి వివేకన్నదే హ్యాట్రిక్" అంటూ జెసిబి సహాయంతో బ్యానర్ ద్వారా గాల్లో ప్రదర్శించిన అభిమానం ర్యాలీకి స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. అనంతరం ముందుకు సాగిన ర్యాలీ జీడిమెట్ల రాజీవ్ గాంధీ నగర్, జీడిమెట్ల, ఏ.పీ. హెచ్.బి, షాపూర్ నగర్ మార్కెట్, సాగర్ హోటల్, ఉషోదయ టవర్స్ మీదుగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ ఆఫీస్ వరకు మహిళల హారతులు, గజమాలలతో ఘనంగా సాగింది. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు



**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, యం.ఎన్. రెడ్డి నగర్ లో, బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,పెద్దలు శ్రీ కె.యం.ప్రతాప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, ఎం.ఎన్.రెడ్డి నగర్ దత్తాత్రేయ నగర్ కు ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడడం జరిగింది, ఇక్కడ చుట్టుపక్కల కాలనీలలో కరెంటు ప్రాబ్లం ని అరికట్టడానికి, అందులో విద్యుత్ సబ్ సబ్ స్టేషన్ ను,ఏర్పాటు చేయించాలనుకున్నాను. కానీ పాలకుల నిర్లక్ష్యంతో, అది నిలిచిపోయింది. ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే, ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసే,కొలను హనుమంత్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు, మీకు అండగా తోడుగా నేను ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు యం. ఎన్. రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ కర్నే శ్యామ్, పండరయ్య,తిరుపతయ్య, నరేంద్ర చారి,సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేష్, సంతోష్ రాథోడ్, కుమార్, నరేష్, రాహుల్, శివకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు

**ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం**

**హైదరాబాద్,విశాలభారతి:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్లకు చేరువయ్యేందుకు నాయకులు వివిధ రూపాల్లో ముందుకు సాగుతున్నారు.మంత్రి మల్లారెడ్డి తీరు భిన్నంగా ఉంది. ఒకవైపు ప్రచారం మరొకవైపు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ ఓటర్లకు దగ్గరవుతున్నారు. మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం చౌదరి గూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఆయన టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. 9 ఏళ్లలో ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసిందో ఒకసారి గమనించాలని ప్రజలకు సూచించారు. మూడోసారి ముచ్చటగా కెసిఆర్ ప్రభుత్వం అధికారం చేపడుతుందని సందర్భంగా జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు అమలుకు నోచుకోవని, బిజెపి అంటే ప్రజల్లో నమ్మకం లేకుండా పోయిందని ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.





## కంటోన్మెంట్ లో నామినేషన్ల జోరు

- **నామినేషన్లు వేసిన వెన్నెల, లాస్య**
- **విప్లవ వర్సెస్ సౌమ్యం,గెలుపు వారిందే ఎవర్ని**
- **ఒకరిది కళాకారుల సవ్వది మరొకరిది ప్రచార ఆర్భాటం**
- **కాంబినేషన్ వేళ శుభాకాంక్షలు తెలుపుకున్న రాజకీయ ప్రత్యర్థులు**

**కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నుండి బరిలో నిలిచిన ఇరువురు మహిళలు ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత వేలాది మందితో కలిసి ప్రచార హోర్భాటం చేస్తూ, వేలాదిమంది కార్యకర్తలు నాయకులతో కలిసి కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయానికి చేరుకొని రిటర్నింగ్ అధికారికి పత్రాలు అందజేసి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వెన్నెల కూడా తానేం తక్కువ కాదంటూ, తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని కళాకారుల దప్పు చప్పుళ్ళు దరువేస్తూ, కాలికి గజ్జె గట్టి ధూమ్ దాం కార్యక్రమంతో రిటర్నింగ్ కార్యాలానికి చేరుకొని నామినేషన్ సమర్పించారు.వెన్నెలతో పాటు స్థానిక నేతలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం లాస్య వెన్నెల ఇరువురు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




# ఆరోగ్యమే మహాభాగ్యం

- **కళాశాల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి.**
- **ప్రిన్సిపాల్ ప్రో.డి.శ్రీరాములు**
- **రక్తదానం చేస్తున్న విద్యార్థులు**

**సికింద్రాబాద్, విశాలభారతి:** కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల విద్యార్థులకు విద్యా, ఉపాధి కల్పన, సాంస్కృతిక కార్యక్రమాల,క్రీడల్లో ముందు ఉంచడానికి కోసం నిత్యం కృషి చేస్తామని కామర్స్ అండ్ మేనేజ్మెంట్ కళశాల ప్రిన్సిపాల్, ఎంబిఏ హెడ్ ప్రో.డి.శ్రీరాములు అన్నారు. గురువారం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళశాల ఆధ్వర్యంలో కంప్రెన్సువ్ హెల్త్ మేనేజ్మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ మరియు బ్లడ్ డోనేషన్ డ్రైవ్ చేపట్టారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం నిత్యం వ్యాయామంతో పాటుగా నిత్యం క్రీడల్లో పాల్గొన్నాలని కోరారు.ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వద్దని 3 నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేసుకోవాలని ప్రో.శ్రీరాములు సూచించారు. ఈ సందర్భంగా కంప్రెస్వ్ వైద్యులు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో విద్యార్థులు, ఉద్యోగులు, రక్తదానం చేశారు.రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్స్ ను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కళశాల అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ జి.నరేష్ రెడ్డి,డీన్ ప్రో. వెంకటయ్య,ప్రో.గంగాధర్, ప్రో.చెన్నప్ప, ప్రో. సుమలత, ఆలూమిని డా.శరత్ చంద్ర రెడ్డి, సీఈఓ ఓటిబిఐ డా.హాఫీజ్ పాషా, ప్రో.విద్యా సాగర్,ప్రో.అప్పారావు, ప్రో.ఫ్యాట్రిక్, ప్రో. స్మిత సాంబ్రాణి, ప్రో.సుధ, ప్రో.జహంగీర్, ప్రో.కవిత దేవి, ప్రో.శ్రీనివాస్, డా.సమున్నత, డా.శ్రీనివాసరావు, డా.దివ్య గ్రేస్, డా.స్వరూప, డా.అనూష, డా.వైష్ణవి,డా.మౌనికి, పాల్గొన్నారు.



# రాయదుర్గంలో బిఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

- రాయదుర్గంలో బిఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం
- అరెకపూడి గాంధీకి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని వినతి



**శేరిలింగంపల్లివిశాల భారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు రాయదుర్గం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి అరేకపూడి గాంధీకి ఓటు వేసి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సందర్భంగా మాజీ కార్పొరేటర్ సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదిన్నర ఏళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అరేకపూడి గాంధీ వేలకోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు రాజు నాయక్, మాజీ అధ్యక్షుడు చెన్నంరాజ, గ్రంధాలయ చైర్మన్ గణేష్ ముదిరాజ్, వార్డు సభ్యులు రాగం జంగయ్య యాదవ్, సతీష్, దారుగుపల్లి నరేష్, అంజమ్మ, ఏరియా కమిటీ సభ్యులు శంకరి రాజు ముదిరాజ్, జగదీశ్, సీనియర్ నాయకులు నారాయణ, రమేష్ గౌడ్, అనిల్, సత్యనారాయణ, గోవింద్, పరమేష్, సతీష్, చందన్, జగదీశ్, శామ్లెట్ శ్రీనివాస్, భికపతి, దేవరకొండ అనిల్, విష్ణు, రాజేందర్, మదు, తహర్, బురాన్, నాగేష్, మహాదేవప్ప, శ్యామ్, గోవింద్, హనుమంతు, రామేశ్వరమ్మ, తిరుమలేష్, అజయ్ గౌడ్, బాబు, సుధాకర్, శ్రీను, దయాకర్, కల్పన, బాలమణి, సుగుణ, యశోద, నీరజ, పద్మ, మాధవి, రేణుక, రాజేశ్వరి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.





# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

- ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు
- అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం
- మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ శ్రేణులు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ దేవాలయంలో కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల,అభ్యర్థి గాంధీతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అటునుండి ప్రేమ్ నగర్ ఏ బ్లాక్, ప్రేమ్ నగర్ బి బ్లాక్,మార్తాండ్ నగర్,హనీఫ్ కాలనీలలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, కేటీఆర్ ల సహకారంతో అభివృద్ధి,సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తధ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని ,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం ,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతోసంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం

**సైదాపూర్, విశాల బారతి:** సైదాపూర్ బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు గురువారం వెన్కేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి తన తనయుడు సతీష్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఈ మేరకు అభ్యర్థి సతీష్‌కుమార్ తనయుడు ఇంద్రనీల్ బిఆర్ఏస్ మండల పార్టీ కార్యాలయంలో వెన్కేపల్లి గ్రామ పార్టీ నాయకులకు ఎన్నికల కోసం దిశనిర్ధేశం చేశారు. పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ఆధ్యక్షుడు కొండ.గణేష్ అధ్యక్షతన జరిగింది. యంపిపి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఏస్ మండల ఆధ్యక్షుడు రాజయ్య, మహిళ మండల ఆధ్యక్షురాలు దెవేంద్ర, వార్డ్ సభ్యులు ఆంజనేయులు,శ్రీనివాస్,శేఖర్,రమ రాజు,కోఫ్షన్ సభ్యుడు మహిపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రవీందర్,మాజీ సర్పంచ్ రవి, రమణాచారి సూర్యప్రకాష్ రెడ్డి, రాజిరెడ్డి, రవి,గంగాధర్,రజినికాంత్,కుమార్,వంశీ కృష్ణ వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగప్ప గెలుపు ఖాయం

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బిజెపి క్యాండిడేట్ సంగప్ప ఘనవిజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే ప్రభు చౌహాన్ అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలో సంగప్ప నామినేషన్ వేసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంగప్పతో కలిసి పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తలు తమ తమ మండలాల్లో విస్తృత ప్రచారం చేసి బిజెపి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో, నారాయణఖేడ్ నియోజకవర్గంలో బిజెపి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి కొనసాగుతుందని రుర్బన్



నిధులన్నీ కేంద్ర ప్రభుత్వమే ఇచ్చిందని ఆయన చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతిని అభివృద్ధి అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బిజెపి కాండేట్ సంగప్ప మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గానికి వివిధ రకాల పరిశ్రమలు తెచ్చి ఇక్కడ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని, గిరిజన వలసలను నివారిస్తానన్నారు. ఇప్పటివరకు గెలిచిన ఎమ్మెల్యేలు ఉపాధి కల్పనకు ఎటువంటి కృషి చేయలేదని, వారికి సొంత అభివృద్ధిపైనే దృష్టి ఉందని ప్రజలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ఆలోచన లేదన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో పార్టీకి కమలం పువ్వు కు ఓటు వేసి భారీ మెజార్టీ తనను గెలిపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయ పాల్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్, జహీరాబాద్ పార్లమెంటు ఇంఛార్జి రవి కుమార్ గౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా మధుయాష్కీగౌడ్ నామినేషన్



- ఉద్యమ నేతకు అడుగడుగునా జన నీరాజనం
- హయత్ నగర్ నుంచి భారీ బైక్, కార్ల ర్యాలీ..
- హాజరైన కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న
- జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తిన ఎల్బీనగర్

**ఎల్బీనగర్, విశాల భారతి:** కాంగ్రెస్‌పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌నామినేషన్ దాఖలు అడుగడుగునా.. జన నీరాజనం నడుమ ఘనంగా జరిగింది. గురువారం మధుయాష్కీగౌడ్ ముందుగా తల్లి సులోచన ఆశీస్సులు తీసుకొని అనంతరం కొత్తపేట్ లోని ప్రసన్న మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్‌నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, పలువురు అడ్వకేట్లు వెంటరాగా నామినేషన్ పత్రాలను ఆర్వో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మొదలైన నామినేషన్ ర్యాలీ హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం నుంచి శాంతినగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి, హస్తినాపూర్ ఎక్స్ రోడ్, సాగర్ రింగ్ రోడ్డు , ఎల్బీనగర్ ఎక్స్ రోడ్ , అష్టలక్ష్మి టెంపుల్ రోడ్డు మీదుగా యాత్ర కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, టీజేఎస్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు,



మహిళలు, ఉద్యమకారులు, అనుబంధ సంఘాల ప్రతినిధులతో కలిసి డప్పు చప్పుళ్లు, బ్యాండ్ మేలాలతో భారీ ర్యాలీ గా బయలుదేరి వెళ్లగా.. ప్రజలు, కార్యకర్తలు అడుగడుగునా గజమాలలు, బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలికారు. ముందుగా హయత్‌నగర్ అంబేద్కర్ జంక్షన్ లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వజీర్ ప్రకాశ్‌గౌడ్, తీన్మార్‌మల్లన్నతో కలిసి మధుయాష్కీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, ప్రజా ఆశీర్వాదం వారి దీవెనలతో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు పదేళ్ల బీఆర్‌ఎస్ దొరలపాలనతో విసిగిపోయారని, కాంగ్రెస్‌ప్రజల పాలన కావాలని కోరుకుంటున్నారన్నారు. తన నామినేషన్ కి పిలవకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముఖ్య కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చారని వారి అభిమానానికి, వారి స్పందనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇదే ఉత్సాహంతో ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ప్రజలు ఆశీర్వదిస్తే ఎల్బీనగర్‌నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని మధుయాష్కీగౌడ్‌హామీ ఇచ్చారు. అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. 'ఎల్బీనగర్‌కు ఎదిరించే వాడు వచ్చాడు.. బెదిరించే వాళ్ల ఆటలు ఇక సాగవు' అని , రాస్తా ఏదైనా.. చౌరస్తా ఏదైనా ఒకటే నినాదం మన ఎమ్మెల్యే మధు యాష్కీ అంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.





## లోతట్టు ప్రాంతాల సంపూర్ణ అభివృద్ధి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మల్కాజ్గిరి అభ్యర్థి సాగరం శ్రీధర్**

**హైదరాబాద్,విశాల భారతి:** మల్కాజ్గిరి లోని లోతట్టు ప్రాంతాల సంపూర్ణ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మల్కాజ్గిరి అభ్యర్థి సాగరం శ్రీధర్ అన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గ ప్రజలు ఓటర్లు ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ ఎంఎన్డిసి కాలనీ మైత్రి కేఫ్ వద్ద పార్టీ కార్యాలయాన్ని యుగంధర్, ఎన్ ఆర్ సి రాజు, బాబు రావు, నర్సింగ్ రావు, సుధాకర్ రావు తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. మల్కాజిగిరి నియోజకవర్గం పూర్తిగా రైల్వే దిగ్బంధంలో ఉండడంతో ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తనకు అవకాశం కల్పిస్తే ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు చేస్తూ విముక్తి కలిగిస్తానని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ యువకులకు ఉపాధి కలిగించడమే కాకుండా, వృద్ధులకు ప్రత్యేక వసతి గృహాలు, తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ విధానం తీసుకొస్తానని చెప్పారు. అనంతరం మల్కాజిగిరి లోనే జిహెచ్ఎంసి కార్యాలయంలో తన మద్దతు దారులతో కలిసి వెళ్లి సాగరం శ్రీధర్ నామినేషన్ వేశారు.

## బిఆర్ఎస్ పార్టీకి.. కెసిఆర్ కే మా మద్దతు..

**తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి.**



**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతులను గుర్తించి 36 కులాలను ఒక్కే గొడుగు కిందికి తెచ్చి ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఏర్పాటు చేశారని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి పేర్కొన్నారు. ఈ కులాలకు సబ్సిడీ పథకాలను ఎంబీసీ కార్పొరేషన్ నుండి నేరుగా అందే విధంగా చేశారని కొనియాడారు. ఎంబీసీ కులాల నిరుద్యోగ యువకులకు 36 ఈ ఆటోలు అందించారని తెలిపారు. అంతేకాకుండా సంచార ఎంబీసీ 36 కులాల వారికి మాహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించారని, బిసి బందు పథకం లో అవకాశం, ఉప్పల్ భగాయత్ లో ఎంబిసి 36 కులాలకు 10 ఎకరాల స్థలం కేటాయిస్తూ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి 10 కోట్లు బడ్జెట్ కేటాయించారని పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో భిక్షాటన కులాలైన మాకు విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ ఏ రంగంలోనైనా నిర్లక్ష్యానికి గురయ్యామని, ఏ ప్రభుత్వాలు పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మమ్మల్ని గుర్తించి అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల తర్వాత కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంబీసీ 36 కులాల నుండి ఎంబీసీ వైస్ చైర్మన్ తో పాటు డైరెక్టర్లను నియమించాలని కోరారు. అలానే ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారానే బిసి బందు పథకం అమలు చేయాలని గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఎమ్మెస్ నరహరి పేర్కొన్నారు.

## నామినేషన్ వేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి, విశాలభారతి :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్ , కాంగ్రెస్, బిజెపి పార్టీలో నామినేషన్ వేసినాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎఎంసి వద్ద తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేసి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేసిన వేలాదిమంది ప్రజలకు, కార్యకర్తలకు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కేసీఆర్ తనకు టికెట్ ఇచ్చి ప్రజల దీవెనలతో తనను గెలిపించాలని కోరుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికలు చెమట చుక్కకు సెంటు సీసకు మధ్య జరిగే పోటీ అని తెలుపుతూ యాభై వెయ్యిలకు పైన మెజార్టీతో తనన్ను గెలిపించాలని ధీమా వ్యక్తం చేశారు.